# 'Dakkali' gang busted

SYED OMAR FAROOQ I DC
HYDERABAD, APRIL 20

Rachakonda police said on Saturday that they had arrested the 'Dakkali' gang which snatched gold chains from many women who were sleeping outside their houses in the summer heat over two weeks.

Police on Friday arrested the brothers Potteti Mariah, 32, and Potteti Shantaiah, 54, of Palnadu district of AP; Karne Laxmi, 25, of Mothkur, Nalgonda district and her brother Banala Rajesh, 23, of Motakondur mandal of Yadadri Bhuvanagiri district on Friday night at Jeedikal crossroads in Alair.

Yadadri DCP Rajesh Chandra said Laxmi and her three children were living with Mariah, a mason, who was married and had two kids and took to theft to raise money to look after the two families. In 2019, he was arrested for stealing 14 goats in Bhongir. Upon his release, he formed the 'Dakkali' gang and started snatching chains.

DCP Chandra said the gang used to conduct a recce of the village, and targeted women who were asleep outside their houses, or on the terrace, late at night. They would flee on motorcycles with the headlamps switched off, to avoid being followed. Police seized two torchlights, a cutting pliers, screwdriver and a knife from the accused.

# Chain snatching gang busted; jewels worth Rs 30.40 lakh seized

**PNS** ■ HYDERABAD

The Rachakonda police on Friday arrested four members of the Dakkali gang who were involved in a series of chain snatching incidents in Yadadri-Bhongir. Gold and Silver ornaments from the accused.



The accused were identified as Potteti Maria Das (43), a mason and native of Palnadu, Andhra Pradesh. Karne Laxmi (29), a labourer and resident of Chinthala Basthi, Alair, Potteti Shanthaiah (54), a native of Andhra Pradesh a rickshaw puller and Banala Rajesh (23), a labourer and resident of Boduppal. All the accused belong to the Dqakkali caste, Das and Shanthaiah are brothers.

The gang targeted women sleeping outside their houses or on the terraces. The accused used to snatch mangal suthras as most victims would be wearing it. They targeted houses at isolated places and which were easy to escape from. Das committed the theft while the others watched the surroundings. Das and Laxmi used to travel on the bike inorder to escape the police. The accused were apprehended at Yadagirigutta Rural, during a vehicle check.

# చైన్ స్నాచింగ్ ముఠా అరెస్ట్..

**- నిందితుల నుండి 41 తులాల బంగారం 2 కిలోల వెండి రికవరీ..**



**వివరాలు వెల్లడిస్తున్న రాచకొండ కమిషనర్ తరుణ్ జోషి...**

**భువనగిరి ఏప్రిల్ 20 (ప్రభ న్యూస్) :** గత కొన్ని నెలలుగా జిల్లాలో మహిళల మెడలో బంగారు ఆభరణాలే టార్గెట్ గా చేసుకొని వరుస దొంగతనాలకు పాల్పడుతున్న ముఠాను అరెస్టు చేసి నట్లు రాచకొండ కమిషనర్ తరుణ్ జోషి తెలిపారు. శనివారం డిసిపి కార్యాల యంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన వివరాలను వెల్లడించారు. శుక్రవారం ఆలేరు మండలం జీడికల్ క్రాస్ రోడ్డు వద్ద యాదగిరిగుట్ట రూరల్ సీఐ కొండలరావు ఆధ్వర్యంలో తనిఖీలు చేస్తుండగా ముఠా దోపిడీకి పాల్పడే క్రమంలో వారిని అదుపులోకి తీసుకొని విచారించినట్లు తెలిపారు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోని పలనాడు జిల్లా వినుకొండ మండలం బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన పోట్టేటి మరియ దాసు ఆయన తమ్ముడు పాట్టిడి శంకరయ్య లు యాదాద్రి జిల్లాలోని వలిగొండ మండలం సంగెం గ్రామంలో భార్యా పిల్లలతో కలిసి నివసిస్తున్నారనీ తెలిపారు ఈ క్రమంలో

మరియదాస్ మోత్కూరు మండలం దత్తప్ప గూడెం గ్రామానికి చెందిన కర్నే లక్ష్మి అనే వివాహితురాలి తో 4 సంవత్సరాల క్రితం పరిచయం ఏర్పడింది ఈ క్రమంలో లక్ష్మీ భర్త చనిపోగా అప్పటినుండి వీరు సహజీవనం చేస్తున్నారనీ, మరియదాసు కు రెండు కుటుంబాలను పోషించడం కష్టంగా మారడంతో దొంగతనాలకు అలవాటు పడ్డారన్నారు 2019 సంవత్సరంలో భువనగిరి పట్టణ పరిధిలోని దొంగతనానికి పాల్పడి 14 గొర్రెలను దొంగిలించాడని ఆ తర్వాత ఒంటరిగానే తుర్కపల్లి భువనగిరి పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో దొంగతనానికి పాల్పడేవారనీ చెప్పారు. ఒంటరిగా దొంగతనాలకు పాల్పడుతూ లక్ష్మీ తమ్ముడు శాంతయ్య మోటకొండూరు మండలం అమ్మనబోలు కు చెందిన బాణాల రాజేష్ తో కలిసి ముఠాగా ఏర్పడి ఆత్మకూరు ఆలేరు యాదగిరిగుట్ట మోత్కూర్ భూ భువనగిరి రూరల్ పరిధిలో దొంగతనాలకు పాల్పడ్డారన్నారు బయట నిద్రించే మహిళల మెడలో బంగారు ఆభరణాలు టార్గెట్ చేసుకొని దొంగతనాలు చేసేవారని తెలిపారు వీరి వద్ద నుండి 41 తులాల బంగారు నగలు 2 కిలోల వెండి ని ద్విచక్ర వాహనం ను స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. చాకచక్యంగా వ్యవహరించిన పోలీసులను అభినందించి సి పి రివార్డులను అందజేశారు ఈ సమావేశంలో భువనగిరి జోన్ డిసిపి రాజేష్ చంద్ర అడిషనల్ డీసీపీ లక్ష్మీనారాయణ యాదగిరిగుట్ట సీఐ కొండలరావు తుర్కపల్లి ఎస్సై తకియోద్దీన్ ఆలేరు ఎస్సై వెంకట శ్రీను సిబ్బంది శ్రీనివాస్ ప్రదీప్ గిరి రవి మల్లిక హరీష్ లు పాల్గొన్నారు

# గొలుసు దొంగల ముఠా అరెస్ట్

**నెల రోజుల వ్యవధిలోనే పదిహేను చోరీలు**

భువనగిరి నేరవిభాగం, న్యూస్‌టుడే: జిల్లాలో వరుస గొలుసు దొంగతనాలకు పాల్పడుతున్న ముఠా పోలీసులకు చిక్కింది. నెల రోజుల వ్యవధిలోనే 10 చైన్‌స్నాచింగ్‌లు, తాళం వేసిన ఇళ్లలో ఐదు చోరీలకు పాల్పడ్డారు. గతంలో చోరీలకు పాల్పడిన పాత నేరస్థుడు పోటేట్టి మరియాదాసు ఆధ్వర్యంలో నలుగురు ముఠాగా ఏర్పడి వరస దొంగతనాలకు పాల్పడుతుండటంతో పోలీసులు గుర్తించారు. నిఘాతో ముఠాలో ప్రధాన నిందితుడైన పోటేట్టి మరియాదాసు(43)తో పాటు కర్నె లక్ష్మి(29), ప్రధాన నిందితుడి అన్న పోటేట్టి శాంతయ్య(54), ఆయన బంధువు బానాల రాజేష్(23)ను అదుపులోకి తీసుకున్నారు. నిందితుల నుంచి 41 తులాల బంగారు ఆభరణాలు, రెండ కిలోల వెండి, ఒక ద్విచక్రవాహనం స్వాధీనం చేసుకున్నారు. భువనగిరి ఏఆర్ హెడ్‌క్వార్టర్స్‌లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాచకొండ సీపీ తరుణ్‌జోషి, డీసీపీ రాజేష్ చంద్ర కేసుల వివరాలను వెల్లడించారు. ప్రధాన నిందితుడు మరియాదాసు స్వస్థలం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పల్నాడు జిల్లా వినుకొండ మండలం బ్రాహ్మణపల్లె. ఆయన 16 ఏళ్ల క్రితం భార్య, ఇద్దరి పిల్లలతో కలిసి వలిగొండ మండలం సంగెంకు వలస వచ్చి తాపీ మేస్త్రీగా పనిచేస్తుండేవాడు. ఆయనకు కొన్నేళ్ల క్రితం వారి బంధువైన మోత్కూరు మండలం దత్తప్పగూడేనికి చెందిన భర్త చనిపోయిన కర్నె లక్ష్మితో వివాహేతర సంబంధం ఏర్పడింది.



కేసు వివరాలు వెల్లడిస్తున్న సీపీ తరుణ్‌జోషి, డీసీపీ రాజేష్‌చంద్ర, అదనపు డీసీపీ లక్ష్మీనారాయణ, వెనుక వరుసలో పట్టుబడిన నిందితులు

## రెండు కుటుంబాలు పోషించలేక..

మరియాదాసు రెండు కుటుంబాలకు పోషించలేక దొంగతనాలకు పాల్పడ్డాడు. మొదట్లో 2019 భువనగిరి పట్టణ పరిధిలో 14 మేకలను దొంగలించిన కేసులో జైలుకు సైతం వెళ్లివచ్చాడు. తుర్కపల్లి, భువనగిరి పట్టణ పరిధిలో మరో రెండు ఇళ్లలో సొత్తును ఎత్తుకెళ్లిన కేసులో నిందితుడిగా ఉన్నాడు. గతంలో దొంగతనాలకు చేసిన అనుభవంతో లక్ష్మి, సొంతూరిలో ఉండే ఆయన అన్న శాంతయ్య, మోటకొండూరు మండలం అమ్మనబోలుకు చెందిన బావమరిది రాజేశ్‌తో ముఠాగా ఏర్పడ్డారు. రాత్రి వేళలో ఆరుబయట, ఇంటి మేడపై నిద్రించే మహిళలను లక్ష్యంగా చేసుకోవాలని పథకం రచించారు. ముందుగా రెక్కీ నిర్వహించి ఊరికి చివరగా ఉన్న ఇళ్లను ఎంచుకునేవారు చోరీ చేసిన తర్వాత తప్పించుకునేందుకు ముందుగా పథకంతో ఉండేవారు. జిల్లాలో ఇటీవల ఆత్మకూర్, ఆలేరు, మోత్కూరు, యాదగిరిగుట్ట, భువనగిరి మండలం, మోటకొండూరు పరిధిలో పది గొలుసు దోపిడీకి పాల్పడ్డారు. మరో ఐదు ఇళ్ల తాళాలు పగులగొట్టి సొత్తును ఎత్తుకెళ్లారు. శుక్రవారం నిందితులు ఆలేరులో మరో దొంగతానికి పాల్పడేందుకు వెళ్తుండగా యాదగిరిగుట్ట రూరల్ సీఐ కొండల్‌రావు ఆధ్వర్యంలో పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నిందితులను విచారించగా నేరాలు ఒప్పుకున్నారని సీపీ తెలిపారు. నిందితులు చోరీ చేసిన సొత్తు 80 శాతం రికవరీ చేసినట్లు సీపీ పేర్కొన్నారు. నిందితులను న్యాయస్థానం ఎదుట హాజరుపర్చి జ్యూడిషియల్ రిమాండ్‌కు తరలించారు. కేసు ఛేదించిన పోలీసు బృందంలోని హెడ్‌కానిస్టేబుల్ జి.శ్రీనివాస్, ఎస్.ప్రదీప్‌కుమార్, సీహెచ్.గిరి, కానిస్టేబుళ్లు రవినాయక్, మల్లిక, హరీశ్‌కు రివార్డు అందజేశారు. సమావేశంలో అదనపు డీసీపీ లక్ష్మీనారాయణ, ఏసీపీలు రమేష్, రవికిరణ్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, సీఐలు కొండలరావు, ఎస్సై తాకీరుద్దీన్, వెంకటశ్రీను పాల్గొన్నారు. కేసులను ఛేదించిన పోలీసులకు బాధితులు సన్మానం చేశారు. శాలువాతో సీపీ తరుణ్‌జోషి, డీసీపీ రాజేష్‌చంద్రలను సత్కరించారు.



# చోరీలు చేస్తున్న నలుగురు అరెస్ట్

- 41 తులాల బంగారం, రెండు కేజీల వెండి స్వాధీనం

**యాదాద్రి, వెలుగు** : వరుస చోరీలు చేస్తున్న మహిళ సహా ముగ్గురు వ్యక్తులను యాదాద్రి జిల్లా పోలీసులు శనివారం అరెస్ట్ చేశారు. కేసుకు సంబంధించిన వివరాలను రాచకొండ సీపీ తరుణ్ జోషి, డీసీపీ రాజేశ్ చంద్ర వెల్లడించారు. వారు తెలిపిన వివరాల ప్రకారం.. ఏపీలోని పల్నాడు జిల్లా వినుకొండ మండలం బ్రాహ్మణపల్లికి చెందిన పొట్టేటి మరియదాసు అతడి తమ్ముడు శంతయ్య ఫ్యామిలీలు 16 ఏండ్ల కింద యాదాద్రి జిల్లా వలిగొండ మండలం సంగెం గ్రామానికి వచ్చి నివాసం ఉంటున్నారు. మరియదాసుకు మోత్కూరు మండలం దత్తప్పగూడెం గ్రామానికి చెందిన కర్నె లక్ష్మి పరిచయం కావడంతో ఆమెతో సహజీవనం చేస్తున్నాడు. మరియదాసుకు తన ఫ్యామిలీకి తోడు లక్ష్మి ఫ్యామిలీని కూడా పోషించడం కష్టంగా మారడంతో చోరీలు చేయాలని నిర్ణయించుకున్నాడు. ఇందులో భాగంగా 2019లో భువనగిరి పట్టణంలో 14 గొర్రెలను దొంగిలించాడు. తర్వాత తమ్ముడు శంతయ్యతో పాటు లక్ష్మి, ఆమె సోదరుడు బాణాల రాజేశ్‌తో కలిసి ముఠాగా ఏర్పడి 2023 నుంచి జిల్లాలోని పలు పోలీస్ స్టేషన్ల పరిధిలో చోరీలు చేశారు. ముందుగా చోరీ చేయాలనుకున్న గ్రామానికి వెళ్లి శివారులోని ఇండ్ల వద్ద రెక్కీ నిర్వహించేవారు. ఆ తర్వాత రాత్రి ఆ ఇంటి వద్దకు వెళ్లి ఇంట్లోని మహిళల మెడలో పుస్తెలతాళ్లను దొంగిలించేవారు. ఇలా గత నెల 27 నుంచి ఈ నెల 18 వరకు 10 మంది మహిళల పుస్తెలతాళ్ల లాక్కెళ్లడంతో పాటు, మరో ఐదు ఇండ్లలో దొంగతనం చేశారు. ఫిర్యాదులు పెరగడంతో అలర్ట్ అయిన పోలీసులు పెట్రోలింగ్ నిర్వహించడంతో పాటు వాహనాల తనిఖీ మొదలు పెట్టారు. ఈ క్రమంలో శుక్రవారం రాత్రి ఆలేరు శివారులోని జేడికల్ క్రాస్ రోడ్డు వద్ద వాహనాలను తనిఖీ చేస్తుండగా అటువైపుగా వచ్చిన వీరిని అదుపులోకి తీసుకొని విచారించగా చోరీల విషయం బయటపడింది. దీంతో మరియదాసు, శంతయ్య, లక్ష్మి, రాజేశ్‌ను అరెస్ట్ చేయడంతో పాటు వారి వద్ద నుంచి 41 తులాల బంగారు నగలు, రెండు కిలోల వెండి ఆభరణాలతో పాటు బైక్, ఇతర వస్తువులను స్వాధీనం చేసుకొని, నలుగురిని రిమాండ్‌కు పంపినట్లు సీపీ తెలిపారు.

నమస్తే తెలంగాణ



విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడిస్తున్న రాచకొండ సీపీ తరుణ్‌జోషి

# ఆరుబయట నిద్రించే మహిళలే లక్ష్యంగా చోరీలు

- వరుస దొంగతనాలకు పాల్పడుతున్న నలుగురు అరెస్టు
- 41తులాల బంగారం, 2 కిలోల వెండి ఆభరణాలు స్వాధీనం
- వివరాలు వెల్లడించిన రాచకొండ సీపీ తరుణ్‌జోషి

భువనగిరి కలెక్టరేట్, ఏప్రిల్ 20 : వరుస దొంగతనాలకు పాల్పడుతూ పోలీసులకు సవాల్‌గా నిలిచిన దొంగల ముఠా సభ్యులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు రాచకొండ సీపీ తరుణ్‌జోషి తెలిపారు. యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలంలోని హన్మాపురం గ్రామ పరిధిలోని పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన కేసు వివరాలు వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పల్నాడు జిల్లా వినుకొండ మండలం బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన పొట్టేటి మరియదాస్, అతని తమ్ముడు శాంతయ్య బతుకుదెరువు కోసం వలిగొండ మండలం సంగెం గ్రామానికి వచ్చి భార్యాపిల్లలతో కలిసి జీవనం సాగిస్తున్నారు. ఈ క్రమంలో మోత్కూరు మండలం దత్తప్పగూడేనికి చెందిన కర్నె లక్ష్మితో మరియదాస్‌కు పరిచయం ఏర్పడింది. లక్ష్మి భర్త చనిపోగా మరియదాస్ ఆమెతో సహజీవనం చేస్తున్నాడు. రెండు కుటుంబాల పోషణ భారమై మరియదాస్ దొంగతనాలకు అలవాటుపడ్డాడు. 2019లో భువనగిరి పట్టణ పోలీస్‌స్టేషన్ పరిధిలో 14 గొర్రెలు, 2023లో తుర్కపల్లి, భువనగిరిలో దొంగతనాలు చేశాడు. ఆ తర్వాత మరియదాస్ తన సోదరుడు శాంతయ్య, లక్ష్మి, అమ్మనబోలుకు చెందిన బాణాల రాజేశ్ ముఠాగా ఏర్పడి 2023నుంచి జిల్లాలోని ఆత్మకూరు(ఎం), ఆలేరు, మోత్కూరు, యాదగిరిగుట్ట, భువనగిరి, మోటకొండూరు పోలీస్‌స్టేషన్ల పరిధిలో వరుస దొంగతనాలకు పాల్పడుతూ పోలీసులకు కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నారు. ఈ క్రమంలో డీసీపీ పర్యవేక్షణలో కొద్ది రోజులుగా పోలీసులు బృందాలుగా ఏర్పడి నిందితుల కోసం ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టారు. అందులో భాగంగా ఆలేరు మండలం జీడికల్ క్రాస్ రోడ్డు వద్ద యాదగిరిగుట్ట సీఐ కొండల్‌రావు ఆధ్వర్యంలో వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా.. అనుమానాస్పదంగా కనిపించిన నలుగురిని అదుపులోకి తీసుకున్నారు. వారిని విచారించగా నేరాలను అంగీకరించారు. వారి నుంచి 41తులాల బంగారం, రెండు కిలోల వెండి ఆభరణాలు, ద్విచక్ర వాహనం, దొంగతనాలకు ఉపయోగించే పరికరాలను స్వాధీనం చేసుకుని నిందితులను రిమాండ్‌కు తరలించినట్లు సీపీ తెలిపారు. చాకచక్యంగా వ్యవహరించి దొంగలను పట్టుకున్న పోలీసులను సీపీ తరుణ్‌జోషి అభినందించి రివార్డులు అందజేశారు. సమావేశంలో డీసీపీ రాజేశ్‌చంద్ర, అడిషనల్ డీసీపీ లక్ష్మీనారాయణ, ఏసీపీ రమేశ్‌కుమార్, సీఐ కొండల్‌రావు, ఎస్‌ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.



నిందితుల నుంచి పోలీసులు స్వాధీనం చేసుకున్న ఆయుధాలు




నిందితుల నుంచి పోలీసులు స్వాధీనం చేసుకున్న బంగారు, వెండి ఆభరణాలు